REGED. No N 45
No 3813

ఫిడిపత్రికంగాల్

దయచేయండి!
మీకుకుంబ అవసరముల
కన్నిటికి...
ఆదర్శ కేంద్రము
ఆనందభాంఢార్
సుల్తానుబజారు
కందస్వామి మార్కెట్టువద్ద
హైదరాబాదు - దక్కను
ప్రొప్రయిటర్
మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు

గోలకొండ పత్రిక.

10293

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

ప్రకటనల నిబంధనలు ...
... మాత్రమే
వైదికధర్మ గ్రంథమందిరి
సుల్తానుబజారు కందస్వామి
మార్కెట్టువద్ద హైద్రాబాదు. ద.
ప్రకాశకుడు:
మం. వేంకటేశ్వరరావు

సంపుటము ౧౯ ● హైద్రాబాదు దక్కను శా. శ. ౧౮౬౭ పార్థివ సం, అధిక చైత్ర బ. ౧ (౨౯-౩-౧౯౪౫ ఫ.) గురువారము ● సంచిక ౭౭

నిజాంరాష్ట్ర ద్వాదశ ఆంధ్రమహాసభ

మడికొండ — ఖాజీపేట స్టేషను

నిజాంరాష్ట్ర ౧౨వ ఆంధ్రమహాసభ ఖాజీపేటకు సమీపముననున్న మడికొండ పొలిమేరలో మార్చి నెల ౨౧-౨౨-౨౩ తేదీలు బుధ, గురు, శుక్రవారములందు శ్రీయుత మందుముల నరసింగరావుగారి అధ్యక్షతన అతివైభవముగా జరుపబడినది.

మంటప నిర్మాణము

వరంగల్‌జిల్లా ప్రధాన కార్యదర్శి జమలాపురము కేశవరావుగారును సహాయ కార్యదర్శి అయితరాజు తీకీకంటి రామరావుగారును ఆంధ్ర జాతీయపక్ష కార్యదర్శి పెండ్యాల రామానుజరావుగారు మధిర తాలూకా కార్యకర్తలు నరసింహారెడ్డి ప్రభృతులు దీక్షతో మంటప నిర్మాణమును ఒక్క వారము దినములలో పూర్తి చేయుటకు చాలా శ్రమపడిరి. సభా ప్రదేశము సుమారు ౧౫ ఎకరముల వైశాల్యము నాక్రమించినది. సభా మంటపము సుమారు ౨౪౦౦ చదరపు గజముల నాక్రమించినది. దాని చుట్టును ప్రతినిధులకు విడిది పాకలు ఏర్పాటు చేయబడినవి. కాకతీయ నగరమను పేరుతో వ్యాపించిన మహాసభ ముఖద్వార నిర్మాణము ఏర్పాటు చేయబడినది. సభా మంటప ముఖద్వారము. కొండా వెంకటరంగారెడ్డిగారి పేర "వెంకట రంగారెడ్డి ద్వారము" అని వ్రాయబడినది. ప్రాంగణ ద్వారమున "పోతనామాత్యుని ద్వారము" అని లిఖింపబడియున్నది. తూర్పు ద్వారము "రుద్రమదేవి ద్వారము" అని నామకరణము చేయబడినది. నగర ప్రవేశ ద్వారము "ప్రతాపరుద్ర ద్వారము" అని ప్రతాపరుద్రుని పేర ఏర్పాటు చేయబడినది. ద్వారముఖములందు ఆయా చిత్రములనుకూడా చిత్రించిరి.

నిజాంరాష్ట్ర ఆంధ్ర పితామహులు మాడపాటి హనుమంతరావు పంతులుగారి పేర హనుమంతరాయ వేదికను ఏర్పాటు చేసిరి. మంటప అలంకరణమునకు చిత్రములను చిత్రించుటయందు శ్రీయుత పెండ్యాల రాఘవరావుగారు నారాయణ శివప్రసాదుగార్లు శ్రమ గైకొనిరి. వేదికపై గాంధీ, నెహ్రూ, హనుమంతరావు నరసింగరావుగార్ల చిత్రపటములు అలంకరింపబడినవి.

భోజన వసతులు

ఆహ్వాన సంఘమువారు ప్రేక్షకులకును ప్రతినిధులకును భోజన వసతులను ఏర్పాటు చేసిరి. పూటకు ఎనిమిది అణాలు మాత్రమే ఏర్పాటు చేయబడినది. భోజనశాల ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడినవి. ఏకకాలమున వెయ్యిమంది భుజించుటకు అవకాశముండునట్లు నిర్మింపబడినది. భాధ్యతను వహించి మూడుదినములు ఏ లోపములు లేకుండా భోజన ఏర్పాట్లయందు శ్రద్ధగైకొన్న వారు సత్యనారాయణ ఉదయరాజ్ మనోహరరావు, జమలాపురం వెంకటాద్రిగార్లు ప్రశంసనీయులు వీరు ముగ్గురును వరంగల్‌లో వకీళ్ళుగా పనిచేయుచున్న ఆంధ్రమహాసభ కార్యకర్తలు.

వలంటీర్ల కృషి

వరంగల్ స్థానికకార్యకర్తలును, ఖాదీప్రచారక కార్యదర్శులును అగు శ్రీయుత దుగ్గిరెడ్డి వెంకటయ్య గుప్తగారు. వార్ధా సేవాగ్రామమందు తరిఫీదు పొంది వచ్చిరి. వారు జాతీయ సేవాదళముల నాయకత్వము వహించి మహాసభ పూర్తి యగువరకును నూరు మందికి పైగా గల స్వచ్ఛంద సేవకులతో అద్భుతమగు సేవ చేసిరి. శ్రీ గుప్తగారు మహాసభ సమయమున సమర్పించుకొన్న నివేదికయందు తాముచేసినకృషి నంతయూ విశదంగా తెలియపరచిరి మంచినీటి సదుపాయములు భోజన వసతి ప్రతినిధుల అవసరములకు సాయపడుట పవిత్రత కాపలా వగైరా అన్ని పనులయందును స్వచ్ఛంద సేవకులు మహాసభవారి ప్రశంసలను చూరగొనిరి. ఆహ్వాన సంఘమువారు దళనాయకులకు పతకములొసంగి గౌరవించిరి.

పతాక వందనము

జాతీయతను వెల్లడించుచున్న మహాసభ ప్రతి ఉదయ సాయంకాలములందును జాతీయపతాక వందనమును చేసినది. స్వచ్ఛంద సేవకులు జాతీయ నమస్కారమును అధ్యక్షులవారి కొరకు సందర్భమున ప్రేక్షకలోకము వినిపించి పార్గాని జయజయ ధ్వానములతో తమ జాతీయాభిమానమును వెల్లడించిరి. మహాసభ ప్రారంభము మొదలు మూడుదినములు ఆ ప్రదేశమంతయూ జయజయ ధ్వానములు ప్రతిధ్వనించుచుండెను. ఇది అంతయుగమున్నించి ప్రేక్షకలోకము అమితానందమునొందిరి.

ప్రదర్శనములు

ఆరోగ్యశాఖవారు మద్యపాన నిరోధక సంఘం వారు జీవకారుణ్య సంఘం వారు ఖాదీ ప్రచారక సంఘము స్త్రీలచేత పరిశ్రమలు మొదలగువారు తమతమ ప్రదర్శనములను ప్రదర్శించిరి. ఖాదీ ప్రచార సంఘ ప్రదర్శనమును అధ్యక్షులు శ్రీయుత నరసింగరావు గారే ప్రారంభించిరి. రాత్రులందు భరత నాట్య ప్రదర్శనము అద్భుతంగా నున్నది.

కవుల సమ్మేళనము

ఆంధ్రసారస్వత పరిషత్తు కార్యకర్తలు మహాసభసందర్భమున కవిసమ్మేళనము శ్రీయుత బెల్లముకొండ చంద్రమౌళిశాస్త్రిగారిఅధ్యక్షతన సమావేశమైరి. శ్రీ అష్టావధాని ఆయోధ్య రామయ్యగారు చందాలరావు విగాదుకాళోజినారాయణరావు సముద్రాలలక్ష్మీనర్సయ్యగారు విద్యార్థులు రామమోహన రావుగారు వంగల పద్మారావుగారు చింతపల్లి వెంకటరామారావుగారు కొండపల్లి పురుషోత్తమరావుగారు దూపాటి వెంగళాచార్యులు గారు వెంకట రామస్వామి నాయుడుగారు మొదలగు కవులు నాల్గొని తమ అపూర్వ కవిత్వ రచనల వినిపించి సారస్వతాభిలాషులను ప్రేక్షకుల నుత్సాహపరచిరి.

ఆంధ్రజాతీయపక్షము

మహాసభ సందర్భమున విచ్చేసిన ఆంధ్రజాతీయపక్షము వారును జాతీయ వాదులును తమ సమావేశము జరుపుకొని కార్యకలాపములను చక్కగా విశదీకరించుకొనిరి ఆంధ్ర పక్షనాయకులు శ్రీయుత రామచంద్రరావుగారును రాష్ట్రకాంగ్రెసు నాయకులు శ్రీస్వామి రామానంద తీర్థగారును యీ సమావేశములో పాల్గొని తమ అపూర్వ సందేశము నొసంగిరి వివిధ తాలూకాల జిల్లాల జాతీయ వాదులు విరివిగా పాల్గొనిరి.

మార్చి ౨౧-౨౨-౨౩ తేదీలలో సమావేశమైన నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభకు కాలిఫ నాయకులు, ప్రముఖులు అనేకులు విచ్చేసిరి. రాష్ట్రేతర జాతీయ నాయకులు ఎందరో తమ అపూర్వ సందేశములను పంపించిరి. విచ్చేసిన ప్రముఖులు. శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు, బూర్గుల రామకృష్ణారావుగారు స్వామి రామానందతీర్థగారు, మందుముల రామచంద్రరావుగారు, మాడిరాజు రామకోటేశ్వరరావుగారు, పర్సా శ్రీనివాసరావుగారు, ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావుగారు, జమలాపురం కేశవరావుగారు, కోదాటి నారాయణ రావుగారు, మడికొండ రాజలింగంగార్లును విచ్చేసిరి.

గత పదకొండవ ఆంధ్రమహాసభ భువనగిరిలో జరుపబడినప్పుడు యీ ప్రముఖులెవ్వరునూ తమ అసమ్మతిగా సభకు హాజరు కాలేదనియూ శ్రీ స్వామి తీర్థగారును, కోదాటి నారాయణ రావుగార్లు మాత్రమే హాజరైనట్లు తెలియుచున్నది.

సందేశములు

మహాసభ జయప్రదముగా జరుగుగాక యని ఆశీర్వదించుచూ, తమ సందేశములను యీ క్రింది ప్రముఖులు పంపిరి.

౧ శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావుగారు
౨ " రాజా బహద్దరు వెంకటరామారెడ్డిగారు
౩ శ్రీ జరి సరోజినీ దేవిగారు
౪ శ్రీయుత ప్రకాశం, హైద్రాబాదు ఆంధ్రరాష్ట్ర సంఘ కార్యదర్శిగారు
౫ శ్రీమతి దుర్గాబాయమ్మగారు
౬ బారిష్టరు అప్పారావుగారు
౭ మునగాల రాజా శ్రీనివాసరావుగారు
౮ అయిల హరిజన సర్వయ్యగారు (ఇత్తెహాదుల్ ముస్లమీన్ అధ్యక్షులు)
౯ నల్లపాటి సూర్యనారాయణరావుగారు (అధ్యక్షులు)
౧౦ వహాబే అంపె షరీఫుగారు
౧౧ శ్రీధర నాయుడుగారు
౧౨ గూడవల్లి రామబ్రహ్మంగారు
౧౩ కొల్లూరి సుబ్బారావుగారు (... పత్రిక)
౧౪ జే. నాగేశ్వరరావుగారు (ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు పూనా)
౧౫ కాశీనాథరావు వైద్యగారు
౧౬ ఎల్లా ప్రగడ సీతా కుమారిగారు
౧౭ బండిమన్నస్వామిగారు (ముఖలింగం పత్రికాధిపతి)
౧౮ పింగళి గోవిందరావుగారు
౧౯ లక్ష్మణరావుగారుగారు
౨౦ శిరాజుల్ హసన్ తిరుమిజీ వగైరాలు వీరు పంపిన సందేశములు కొన్ని పత్రికా ముఖమునకొన్నిటి కరపత్రముల మూలమునను ప్రచురించబడెను.

నిజాం రాష్ట్ర జాతీయ నాయకులు శ్రీ స్వామి తీర్థగారు మహాసభకు విచ్చేసి తమ అమూల్యసందేశమునొసంగిరి, యీ సందర్భమున విచ్చేసిన నరసరావుపేట ... కొప్పర్తి కవుల పుత్రులు తమ అవధాన ఆశుకవితాఫలములను సభాస్థలియందు వేదికనుండి వర్షింపచేసి శ్రోతల మనస్సుల నాకర్షించిరి, తదితర కవులు వాక్సుధారసమును మృదుమధుర గీతములలో విని సభికులానంద సముద్రమున ఓలలాడిరి.

ప్రచారము

మహాసభ ప్రచారముగా సుధీర తాలూకా ఆంధ్ర మహాసభ భజన సమాజమువారు. మారుమూలగ్రామములు ముందుగనే మహాసభ ప్రదేశమునకు వచ్చి చుట్టు ప్రక్కల గ్రామములందు వరంగల్, హనుమకొండ ఖాజీపేట, ఫాతిమా గ్రామములందును ప్రచారము భజన ద్వారా సాధించిరి. ... మానుకోట జిల్లా సభవారిద్వారా ప్రాంతములందు సినిమా స్లయిడ్లు కరపత్రములు గోడలపై తమయొక్క పద్దతుల ద్వారా ప్రచారము కావింపబడెను.

ప్రేక్షకులు

... సుమారు ... మంది ప్రేక్షకులు ...

పట్టిబొమ్మలు — వైస్రాయి మంత్రులు

ఢిల్లీ శాసనసభలో కాంగ్రెసు వారగు అబ్దుల్ ఖయ్యూం గారు వైస్రాయి మంత్రాంగాన్ని చాలా తీవ్రముగా విమర్శిస్తూ ఇట్లు మాట్లాడిరి.

'కొందరు వైస్రాయిమంత్రులు తమకష్టాలు ఇన్నిన్నికావు చెప్పుకోరాదు.అని ఉస్సురన్నారు. అయ్యో! పాపం!! ఈ మంత్రులు ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొంటారని నాకు తెలుసు ప్రజల విమర్శలను ఓర్చుకొంటారు. ప్రజల వెక్కిరింతలను దిగమింగుతారు. ఈ సభలో ఓటమిపై ఓటమిని సహిస్తారు మరేమన్నా అంటే అవసరమైతే.. ఏర్ దో తీన్ షైవ్ అని మిలటరీ దళాన్ని వారిపై కాల్చుమనిచూడమనిస్తే వెమ్మదిగా బుద్ధవిగ్రహాల వలె నిలబడుతారు! ఇవన్నీ వారి చేతకావచ్చు. ఒక్కటే ఒక్కటి వారిచేత కాదు. వారు ఈ వేళ జనుల ఎదుట నిలబడ జాలరు. తమ దేశీయుల యెదుట మంత్రి నిజవదానికి వారికి ప్రాణాంతకమగు భయం!

ఒక్కొక్కనాడు రెండు మూడు మూడుసార్లు లేవీస ఈ సభలో ఓడినారు. కాని వీరు పరిహాసాస్పదులైన పోల్ళల్ల కొయ్యల తప్పియతుగాను మట్టిని పిసకి బొమ్మలవలె కదలకుండా ఉన్నారు, ... మనవరంలేదు, ... వేవెల్‌దొర ... ఏమో ఊడిపోవుతుందని ... ఈ దేశాన్ని పాదపీఠముగా చేసికొని బహువిధమైన లంఘనాలు వేసేదానికి ఏదైనా రేపో ఆలోచించేదానికి వారు వెళ్లిపోవుతారు అనాలే

లాయిడ్ జార్జి మృతి

... యూరోపు యుద్ధంలో ... అమెరికా ... లాయిడ్ జార్జి అను ప్రసిద్ధులు తమ ... సొంత గృహములో కొన్నాళ్ళు జబ్బుపడి మొన్న మరణించెను.

యుద్ధపరిస్థితి

రైనునదిని అమెరికా సైన్యాలు దాటినవి. జర్మనులు చాలాగొప్పగా ప్రతిఘటించినారు. చాలా నష్టములుకూడా కలిగించినారు. కాని మిత్ర సైన్యాలు ముందుకు సాగుతున్నవి. అటు రష్యనులు చెకోస్లొవెకియా సరిహద్దులో ముందుకు నడుస్తున్నారు. వియన్నామీదికి పోతున్నారు. జపాను రంగములో అమెరికావారికి ఫిలిప్పైనులలో విజయాలు ఇంకా కలుగుతూనే ఉన్నవి. బర్మాలో హిందూస్థానీసైన్యం ఇంగ్లీషు సైన్యం కలిసి మాండలే నగరాన్ని దాటి చాలా ముందుకు పోయినారు. జపాను సైన్యము చాలా నష్టమైంది. కొందరు ఖైదీలయినారు.

౧౧౦౦౦ వేల విమానాలతో మిత్రమండలివారు రైనునదిని దాటిరి. లక్షల సైన్యాలు తీసుకొనివెళ్లిరి జర్మనుల వెనుకభాగంలో పారాచుట్ల ద్వారా సైనికుల దింపిరి. జర్మను గ్రామాలలోని ప్రజలు ... జోలికి రాకుండే వారినేమిన్నీ అనవద్దంటి. మనకు నష్టంకలిగించే పనులుచేసినట్లు తోస్తే తుపాకీలతో కాల్చివేయండి అని అజ్ఞాపించినారు.

యుద్ధం దెబ్బ హాలెండుపైన చూపింది. అచ్చట ప్రజలు కూడులేక రాలిపోతున్నారు. రోడ్లపొడుగునా ఈగలవలె రాలిపోతున్నారని చూచినవారంటున్నారు. క్షయాది నానా భీకరరోగాలు ప్రజలపాలిట బడినవి. సైన్యాలు వ్యాపించిన ప్రాంతాలలో ప్రతిమనిషికి ౬౦౦ ఇంధనశక్తి నిచ్చు పదార్థములుమాత్రము ఇస్తున్నారు. మనిషికి దినానికి ౩౦౦౦ కెలరీలు కావలెను. ఫ్రాన్సు ముఖ్యపట్టణమగు పారిసులో కూడా కరువేర్పడింది.

రష్యావారు తుర్కీని గిల్లుకొంటున్నారు. అదేదో మల్లబురోనే అని తోస్తుంది. దక్షిణములో మధ్యధరాసముద్రములోనికి పోవుటకుడర్డెనెల్సు అను బలసంధి నల్లసముద్రానికి తాళము వంటిది. తాళముచెవిమాత్రము తుర్కీవద్ద ఉండిన్ని దర్డెనెల్స్‌లో కూడా నిరాఘాటంగాపోవుటకు అనుకూలముండవలె. తొంబుబోర్ల అజ్ఞ ఏదేమి ... అని రష్యా తుర్కీని దబాయిస్తున్నదని అనుకొంటున్నారు. తెరవెనుక భాగవతం కొంతకాలానికైనా బయట పడుతుందికదా.

నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష

సాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రపంచశాంతి సంభాషణలలో పాల్గొనేదానికి బ్రిటిషు సామ్రాజ్యంలోనివివిధ దేశాలు ప్రాతినిధ్యం వహిస్తవి. మన హిందూస్థానానికిగూడా ప్రభుత్వంవారు పసందుచేసిన ప్రభుత్వ ప్రతినిధులు పోతున్నారుకదా! రష్యాకు అందు ఒకే వోటా ఎక్కువవోట్లా. ఈచిక్కును రష్యా గతసంవత్సరమే గమనించింది. తన యూనియన్లో పండలాలన్నీ స్వతంత్రదేశాలు. వాటి యిష్టంవచ్చినట్లు లడరించుకోవచ్చును. అని ప్రకటించెను. ఇప్పుడు సాన్‌ఫ్రాన్సిస్కోలో,ఆపండలాలన్నీస్వతంత్రంగా వచ్చి కూర్చుంటున్నవిసుమా అని స్టాలిన్ నియంతగారు పల్కాయించిరట. మిత్రమండలిలో పెద్దచిక్కే వచ్చిందట. అమెరికా యింగ్లండు మొగమొగాలు చూచుకొంటూ ఉన్నారట.

జంతువుల సాపాటుకు నిరోధాజ్ఞ

హైద్రాబాదు ప్రభుత్వంవారిట్లు శాసిస్తున్నారు. ఇప్పటినుండి ౩ ఏండ్లలోపల జంతువులను కోయరాదు ౭ నుండి ౧౦ ఏండ్ల మధ్యనుండే వాటితో పనిచేయించుకొంటు ఉంటుండేవాటిని కోయరాదు.

పాలిచ్చే పశువులను కడుపుతో వుండే వాటిని చంపరాదు. గొర్ల రెండేండ్లలోపలి వాటిని చంపరాదు. పై వాటిమాంసం అమ్మరాదు.

కాని మహాపసరాలకు పై మాంసం దగ్గర అవుతుందా ఈ శాసనము నుల్లంఘిస్తే మూడేండ్లవరకు జెయిలు లేక జుర్మానా.

\+ \+

అధికారానికంటె ముందుగానే నిర్బంధిత కాంగ్రెసు నాయకుల వెయ్యిమందిని బయటపడవలెనని గాంధీమహాత్ము లన్నారు.

\+ \+

శ్రీ. శే. దామోదరరెడ్డిగారు

సోమ వారం ౨౬ మార్చినాడు సాయంత్రము రెడ్డిహాస్టల్ పాత విద్యార్థులుచేరి ఆర్. దామోదర రెడ్డి బారిస్టరుగారి అకాల మరణమునకు తమ దుఃఖమును ప్రకటించుటకు సమావేశమైరి. కీర్తిశేషులకు మిత్రులైనవారిని కొందరిని పిలిచియుండిరి. శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారిని అధ్యక్షులుగా చేసిరి. సభకు జస్టిస్ లక్ష్మారెడ్డిగారు బారిస్టరు వినాయకరావుగారు మాడపాటి హనుమంతరావుగారు అబ్కారీ అధికారి వెంకట రంగారెడ్డిగారు సీ. దామోదరరావుగారు ముప్పారపు నారాయణరావుగారు వెంకట రామారెడ్డిగారుయస్. కే. రావు శ్రీమతి మోహినీ రెడ్డిగారు మున్నగు ప్రముఖులు వచ్చియుండిరి.

శ్రీ ఉమాపతిరావుగారు శోక తీర్మానమును చదివి కీర్తిశేషులనుగూర్చి ముచ్చటించిరి, తర్వాత వినాయకరావు విద్యాలంకారుగారు మాట్లాడిరి, వారు అశ్రుపూరితులై తన ఉత్తమ మిత్రుని కోల్పోయినందుకు దుఃఖమును పట్టజాలననియు తనకు దామోదరరావు కంటే మించిన మిత్రులు లేరనియు అతని ఉత్తమ ప్రీతి పాత్రతను తాను ఇంకా ఇరువైయేండ్లు జీవించినా మరువజాలననియు చెప్పిరి. శ్రీ. యస్. కే. రావుగారు తనకును దామోదర రెడ్డిగారికిని కల మైత్రిని గురించి కొన్ని ముచ్చట్లు తెలిపిరి. హాస్టల్ విద్యార్థియగు లాల్‌రెడ్డి అనువారు ఉర్దూకవితనూ దామోదరరెడ్డిగారిని గూర్చి తాను రచించిన దాన్ని వినిపించిరి. రాజా ప్రతాపరెడ్డిగారు తమ విచారమును వివరించి తెలిపిరి. తర్వాత రాజా బహద్దరుగారు కీర్తిశేషులనుగూర్చి తనకు పరిచితమైన ముచ్చట్లను వివరించి తెలిపిరి. సభ్యులు కీర్తిశేషుల ఆత్మకు శాంతికై రెండు మారులు నిలచి ప్రార్థించిరి.

ప్రబోధకర్మమైన పాటలు వ్రాసిపంపండి

ప్రజలలో ప్రబోధము చైతన్యము కలుగ జేయు శక్తి పాటల పుస్తకాన్ని ఆంధ్రమహాసభ పక్షమున ప్రకటించుటకు నిశ్చయించినాము ఆంధ్రకవిసోదరులు ప్రబోధకరమైనపాటలు వ్రాసిపంపి మాయీ ప్రయత్నానికి తోడ్పడుదురని విశ్వసిస్తున్నాము. ఈ పుడుప్రజానీకానికి కలుగుచున్న బాధలు, కష్టాలు, వాటినివారణకై ప్రజలు ఐక్యమై కృషి సలుపవలసిన విధం. ఆంధ్రమహాసభను బలపర్చిన ద్వారా తమ కష్టాలను తీర్చుకోవడం, ప్రజల ఐక్యత, ప్రజా ఉద్యమాలద్వారా రాజకీయ హక్కులు, ఆశయాలు. దేశ స్వాతంత్ర్యం సాధించడం మున్నగు విషయాలపైన పాటలు వ్రాయబడాలె.

మనపురం స్టేషనులోని శ్రీ అంచూరిపాపయ్యగారు తమ ద్వితీయ కుమారుని వివాహ సందర్భములో స్థానిక శ్రీ సీతారామ ఆంధ్ర గ్రంథాలయము, ఆంధ్రజన పాఠశాలకు ౫౨ రూపాయలు భూరి విరాళము నొసంగిరి.

గోలకొండ పత్రిక

పార్థివ సం అధికచైత్ర బ॥ ౧ గురువారము

వర్ణదౌర్జన్యము

వర్ణవిభేదాన్ని కనిపెట్టిన గొప్ప హిందువులను దక్షిణాఫ్రికా సుప్రీంకోర్టు [illegible] రంగులను నిర్ణయించినారు. బ్రాహ్మణులకు తెలుపు, శూద్రులకు నలుపు ఈ విధముగా నాలుగువర్ణాలకునాలుగురంగులు నిర్ణయించిరి. వాటిలో ఎక్కుతగ్గులు నిరూపించిరి. అంతటితో తృప్తినొందక అంటరానిజాతి నొకదాన్ని సృష్టించిరి. కర్మపరిపాకంచేత వర్ణాన్ని పాటించని విదేశీజాతులువచ్చి హిందువులనోడించి గులాములుగా చేసిరి. ఏమిచేసినాసరే మాపటిం పులను మేము ముట్టుకోము అని భీష్మించుకొనిరి, అప్పటి నేటికిని అస్పృశ్యులే.

కర్మపరిపాకంమరోరూపంగా భారతీయులను బాధిస్తున్నది. పాతకాలు చేసేవారితో చేరినవారన్నూ పాతకులే అనిన్ని మన పెద్దలు నిర్ణయించిరి. హిందువుల సాహచర్యముతో ఉన్న భారతీయ ముసల్మానులున్నూ క్రైస్తవులున్నూ విదేశాలలో భారతదేశములో హిందువులు చేసుకొన్న కర్మఫలాన్ని అనుభవిస్తున్నారు. "మేము పైవర్ణాలవారం మీరు శూద్రులు మీరు మా పాదసేవకులు మీరు అంటరానివారు మేము చెట్లను ముట్టితాము పశువులనుముట్టుతాము, మిమ్ము ముట్టితే సచేలస్నానం చేస్తాం" అని హిందువులన్నారు. "మీరు భూలోక దేవతలా? మీరు సముద్రాన్ని మింగిన అగస్త్యుని వంశమువారా! త్రిశంకు స్వర్గం సృష్టించిన విశ్వామిత్రుని సంతతివారా? సూర్యునికి పుట్టినారా? చంద్రునికి జన్మించినారా" అనిమనభారతీయులను దక్షిణాఫ్రికాలో [illegible] తెల్లవారు [illegible] మీరందరూ నల్లవారే మీరంతా అస్పృశ్యులే మీగాలికూడా మాకు సరిపడదు. అని భారతీయులను ముప్పతిప్పలుపెట్టి ప్రత్యక్ష నరకబాధను పొందునట్లు ఈ [illegible] ఏండ్ల నుండి చేస్తున్నారు.

ఆస్ట్రేలియాలోనికి మనముండిని రానీయరు. కాని ఆస్ట్రేలియావారు మనకు గవర్నరులౌతారు. మన పురాతత్వవాదులు అస్పృశ్యులౌతారు?

కనడాలోనికి మన కాలుపెట్టనీయరు కాని మనదేశములో కనడా భీమాకంపెనీలు కోట్లధనం ఏటేట సంపాదించుకొంటున్నవి, కనడావారుమనదేశములో ఉద్యోగాలు చేస్తున్నారు.

ఇంగ్లండులో—మన చక్రవర్తి పరిపాలించు దేశములో— మన మందికి కొన్ని హోటళ్లలో ప్రవేశములేదు. కొన్ని ఇండ్లు అద్దెకియ్యరు. విదేశాలలోనే మన దుస్థితి కేదనుకొనరాదు. మనదేశములోనే మనకు గౌరవంలేదని పలుమారు హైకోర్టు జడ్జీలు దొరలుమనపెద్దలకు నిరూపిస్తూనే ఉన్నారు.

సంయుక్త అమెరికారాష్ట్రములో మన మందికిఆస్తి హక్కులులేవు. మనమందిని అందునెలవులేకుండా కట్టుదిట్టములుచేయుచున్నారు. కానిఅమెరికావారివిశేష మేమంటే- మాటలు తియ్యగాఉంటవి- క్రియమాత్రం సున్నం. ఈ అమెరికా మనకేదో కలగోపురం పెట్టించని కొందరు భారతీయులు పగటికలలు కంటారు. ప్రపంచములో ఎవరున్నూ క్రిందపడిన వారిని ఆదుకోరు. గెలిచే కోడిదిక్కే పందెములు కట్టుకొంటారు. హిందూస్తానీలు తమ మోక్షానికి ఆమే ప్రయత్నము చేసుకోవలెనుకాని ఒకరు వారికి దానంచేస్తారన్నమాట కలలో [illegible]

సంయుక్త అమెరికా [illegible] ఉండన్న భావన మరీతప్పు. అమెరికాదేశానికి రంగుజాతులవల్ల సమస్యలు. అమెరికాలోనే ౧౦ లక్షలమందికి పైగా నల్లని నీగ్రోలున్నారు. వారిని నానావిధాల హింసిస్తూ వచ్చినారు. మొదట వారిని దాసులుగా ఘోరముగా హింసించిరి. అబ్రహాం లింకన్ పట్టుబట్టి దాసత్వమును నిర్మూలంచేయించెను. కాని అనాటినుండి యీనాటివరకు అమెరికాలో నీగ్రోలను మన సనాతనులు హరిజనులపట్ల చూపిన దానికన్న ఘోరముగా చూస్తున్నారు. అమెరికాలో చిన్నచిన్న తప్పులకుకూడా ఆనులే నీగ్రోలను బాధిస్తారు. ఈ యుద్ధం మూలాన ఇప్పుడు వినబడుటంలేదుకాని యుద్ధంలో అమెరికా దిగుటవరకు తరచుగా నీగ్రోలను వీధులలో "లించ్" శిక్ష ఒలిచి చంపి కాల్చివేయుచుండినట్టి రాక్షసకృత్యాల వార్తలను వింటూనే ఉంటిమి.

అమెరికాలోకింద్రో "Jim Crow" అనే శాసనం కలదు. దానిమూలాన నీగ్రోలు ట్రాంబండ్లలో ప్రత్యేకింపబడిన వెనుకటి సీట్లలోనే కూర్చోవలెను. రైళ్లలోను ఇదేగతి.

నీగ్రోలను చాలా యంత్రాంగాలలో కార్మికులలో తీసుకొనుటలేదు.ఏమయ్యా మేము ఈదేశమునకై రక్తమును ధారపోస్తున్నాముకదా, యుద్ధంలో ప్రాణాలిస్తున్నాముకదా. మరిమనదేశములోనే యీఅన్యాయం ఏలనవలెను, ఏమండి అయ్యాలని గట్టిగా నీగ్రోలు [illegible] అమెరికాలో అనుమానించి [illegible] ఒక దానం చేసిరి.

ఫిన్కెల్ స్టీన్ దీక్షలనేవి వీరావుహుస్సు తీరంలో ఉన్నవి. అవి ౨౦౦౦ దీవిగున్నవి. గత శతాబ్దంలో స్పెయిన్తో యుద్ధంచేసి ఆయుద్ధములో ఆ దీవులను అమెరికావారు గెలుచుకొన్నారు. వాటికి ఐదువత్సరాలు [illegible] అనగా పదిమందునంవత్సరం సంపూర్ణ స్వాతంత్ర్య మిస్తామని వాదేవనే ఇచ్చి దానికి బాటవేసి ఇప్పుడేమో యుద్ధమూలంగా మళ్లీ అనుమానంగా మాట్లాడుతున్నారు. అమెరికా సామ్రాజ్యవాది అని మేము గొంతెత్తినాడే అన్నాము. అప్పుడుమన్నుని వాడు ఇంకా క్రమక్రమంగా సామ్రాజ్యవాది అవుతాడు.

నీగ్రోలకు సంయుక్తామెరికా (U. S. A.) లో కష్టాలున్నవని అన్నాము. ఆకష్టాలను తొలగించవలయ్యా అని యుటీవలనే నీగ్రో లు ఈక్రిందివరాలను అమెరికనులనుండి కోరినారు.

"మాకు సంపూర్ణమగు రాజకీయసమానత్వాలు కావలెను. తెల్లవారివలెనే మాకున్నూ ఓటువాలి చ్చే సమానాధికారముండవలెను. పెద్దఉద్యోగాలలో మాకు తగినంత చోటుండవలెను. సమాజంలో మాకు సమానత్వముండవలెను. తెల్లవారి కేటాయింపులలో అవన్నీ మాకు ఉండవలెను. న్యాయశాఖలో సమానంగా ఉండవలెను. "జింక్రో" శాసనాన్ని పార్లమెంటులో రద్దుచేయవలెను.

"మాకు ప్రత్యేక నివాసస్థానాలు నిర్ణయించినారు. ప్రత్యేకవలస అనుమానకరమైన విభజన. ప్రత్యేకతను తొలగించవలెను.

"మాపిల్లలకు సమానమైన విద్యాసౌకర్యాలుండవలెను. తెల్లవారి ఇంట్లలో [illegible] పిల్లలు [illegible] నీగ్రో సంతతి క్యమ తెల్లవంతుల్లకిచ్చినట్టుగానే సమానముగు జీతమియ్యవలెను.

"మాకు తెల్లవారితోపాటిగా సమానమగు సర్కారీ ఉద్యోగాలియ్యవలెను. బి. ఏ. లు ఎం. ఏలు అయిన నీగ్రోగ్రాడ్యుయేట్లు చపరాసీలుగాను హోటళ్లలో అంట్లుతోమేవారుగాను చేస్తున్నారు. ఇట్టి అన్యాయాలను తొలగించవలెను."

ఇవి అమెరికా నీగ్రోలు కోరినకొన్ని చిన్నకోరికలు. ఈకోరికలనుచూస్తే అమెరికాలో నల్లవారి అవస్థ ఏలాఉండినదని తెలియగలదు. మన సనాతనులమేలా? అమెరికా తెల్లవారిమేలా? నిర్ణయించండి!

"అప్పన జప్పన లోపం
అప్పనకు దాటేది అనిపిస్తున్నదా"

అన్నట్లుగానుండి యీ దౌర్జన్యము అమెరికాదయిన ఆశపెట్టుకొన్న భారతీయులెవరైనా ఉంటే వారికిది యుగొడుగుగను [illegible]

చంద్రవంశపు రాజుల వివాహపు వింతలు

బొల్లిపల్లి వేంకటేశ్వరరావుగారు

యయాతి పుత్రికయైన మాధవి చరిత్రము కడు విచిత్రమైనది. [illegible] మాధవి యయాతి ప్రతిష్ఠాన [illegible]

"[illegible] మాధవి [illegible] సన్నిధి [illegible]"

భార. ఉద్యో. అ౩.

"అన్నలుపుడు సంతోషించి యేముని దౌహిత్రులను సున్నితమెత్తింగించి వానికి ఇయ్యలోకం బులిచ్చినట్లుమయాతి సత్యంగాలిం జేసి దానును దౌహిత్రులు సూత్రకోటంబులనుపడెను."

భార. ఆది. అ౩.

మాధవి కింపురుషవంశపైన విధానము. [illegible] "యయాతి తన నెచ్చెలియని ప్రతిష్ఠానపురమున [illegible] కన్యకాదానం [illegible]

తన కట్టిగుర్రములకై, కుశికుని మాధవియనంగ నొప్పెడు పుత్రిక ముడికొనగా దీనికైయే మను [illegible] సమాజమునకుబా

ఆదర్శార్థమై యుష్మదంగము...... కన్యకంబది గ్రహించి దానియందు వసుమనస్సుండను కొడుకు ఇచ్చి గాలవునకు నమ్మగువను మగుడ సమర్పించెను"

"పక్షిరాజకార్యంబు దర్శం జేసి చనిన...... మునివరు డప్పుడు మెచ్చు తనయుడనిన శిష్యునకు సువతనొప్పించెజా"

భార. ఉద్యో. అ౩.

మాధవికి జరిగినది వివాహమా? నియోగమా [illegible] యోగమును [illegible] పఠింప వత్సార్థమై యూవరింపబడునవి నియోగము నష్టే మృతేవా అను గ్రంథకారము చేసుకొన్నను గాలవునకుచేర్పడగి [illegible] వివాహమైన మొదట మాధవి [illegible] వివాహమే కావలెనుమేని కన్యను సంతానముంత వచ్చునా? ఆమె తనయునకైతే కూడ కన్యయేయుండునతికింపును

"ఎనవిని మాధవి ముసిరిల్లను నొక్క మహోను దాపుకు [illegible] యయాతియును [illegible] నిన్నిని" తనయుడు [illegible] అట్లయ్యెనేని గన్యాత్వము [illegible]

"ఏను మంతుకిన్ని యెనగకకోరిక, గన్యకవే [illegible] నాకు నీకు గర్భమయిన నాతరి [illegible] దానికి గడువిచ్చి. నీవు సద్యోగర్భం [illegible] కన్యాత్వంబును దూషించబాదని అనిపించెను"

భార. ఆది. అ. ౪

కాబట్టి కన్య వివాహ యోగ్యమైన వయస్సును [illegible] అంతియేకాదు. కన్య యున్నంతకు శ్రీ కుమారి మాధవి. "నొల్లియే [illegible] వివాహంబు చేయునప్పుడు. కన్యాత్వంబు దూషించబడకుండ [illegible] గొప్ప [illegible] గ్రహించిన [illegible] సహాదేవుల [illegible] గ్రహించెను"

భార. ఆది. అ. ౩

[illegible] అంతంతోనంత [illegible] గన్యాత్వంబెట్లు [illegible] "[illegible]" [illegible] భార్యగా వరియించవలసెనే"

భార. ఉద్యో. అ. ౪

పై మాటలో వరంబుచ్చు యవి యునియును దోషమూషితంబు కానేరదు. ఇంతకులు పవిత్ర నీయంబ విషయములో సూత్రము సాక్ష్యనిచ్చే దర్పణ మొదుచున్నది. అది యెట్లనిన నొకడు వంతము చేసినప్పటి కాకన్య వివాహ యోగ్యయే యని స్మృతి చెప్పుచున్నది. ఓకృతింజ సంగతి విస్మృతించి దానిని విడచి పెట్టె. ఆదియునుం

గాక స్త్రీస్త్రీలందుచును తమగౌరవు స్వయం వరము నుండి కొనిపోలేదు. కావునఅంబకోసరహితే. అట్టే నేటికాలమునందు జరుగుచున్న దాంపత్యమూహ్యోహంబుల విధవలు దోషరహితలు. అదియు శుభమా ఏమగునట్టి పిల్లలను దమ సొంతకామాలకై తలిదండ్రులు బలవంతముగా పెండ్లిండ్లు చేయుచున్నారు మన స్మృతిశాస్త్రవ అధికారులందునువారు విధవలగుచున్నారు అంటువలెనే వీడును దోషరహితులు కాబట్టి వివాహోత్సవము.

అదియట్లుండి ముఖ్యాంశమునకు వత్తము విశ్వామిత్రుడు యయాతియేక వంశజాతుడు భాగవత వంశాను క్రమణికం బట్టి విశ్వామిత్రుడు జగన్నాధునకు ఐదవనిమిదవ తరమువాడు యయాతి తొమ్మిదవ తరమువాడు పురూరవుని మునిమనుమడు యయాతి పురూరవుని కనిష్ఠ పుత్రుండగు విజయునకు విశ్వామిత్రుడు పండ్రెండవతరమువాడు ఈవిశ్వామిత్రుడు యయాతి పుత్రియైన మాధవియందు నష్టకుడను కొడుకుంబడసినాడు. వీరివయస్సులోనెంత భేదమున్నది మరియు విశ్వామిత్రుని వంటి బ్రహ్మర్షి తనయింటి యాడుబిడ్డతో పొందుటవర్య మేనా

ఇదియునుంగాక యయాతి నహుషుని పుత్రుడు పురూరవుని వంశమువారా? లేక ఇక్ష్వాకుని వంశమువారా? భాగవత భారతంబు బరదీయమవుకును సింమవంశ సంజాతులేయని యున్నది. కాని రామాయణము నందు బాలకాండ దెబ్బది సర్గయందున్న వంశాను క్రమణికలోని హంసయయాతులు సూర్యవంశపు వారలే యనియున్నది. అయోధ్యా కాండమందలి వంశ వివరణయందు యయాతి పేరులేదు. నహుషుని పేరున్నది. [illegible] యయాతి ఇక్ష్వాకువంశమైన నతని పుత్రికిని యిక్ష్వాకునకును బొందెట్లు గలిగె సగోత్రజులు సవంశజులు కారా?

ఇంకనుంగొన్ని భారతములోని వివాహములం జూతము. సంవరణుడు చంద్రవంశపురాజు ఇలా ఖమలకు నెవనయందు మువ్వది యొకటవ తరమువాడు. ఈతడు తపతియను సూర్యకన్యకను వివాహమయ్యె. తపతి సంవరణునకు భారతమునుబట్టి ముప్పదిరెండవ తరముది అనగా నెంతో పెద్ద దన్నమాట.

శకుంతలా దుష్యంతుల వివాహము కూడా చిత్రమైనది. పురూరవున కాష్టమ తరమువాడు త్రేతుష్ఠుడైన వాయుపునకు దుష్యంతుడు పదునెనిమిదవ తరమువాడు. కనిష్ఠుడైన విజయునకు విశ్వామిత్రుడు పండ్రెండవ తరమువాడు. విశ్వామిత్రుని కూతురు శకుంతల శకుంతలకును దుష్యంతునకును ఐదు తరములభేదము, అట్టులుగాక శకుంతలా దుష్యంతులు గోత్రజులు నేక వంశీయులు.

ఇట్టి చిత్రమే ద్రౌపదీ పాండవుల వివాహంబు నంజూతునము. అజమీఢునకు నళిని యను భార్యయందు బుట్టినవానికు శాంతి యుద్భవిల్లె. రాజు రాజు సుతున్మంతును వానికి సూర్యుడు కొడుకులు కలిగిరి. వారిలో గడచూయపృషతుడు వానికే ద్రుపదుండు ద్రౌపదీ దుష్టద్యుమ్నులజనకుడు ఐదునారవ తరమువారలు అయ్యజమీఢునకు యుక్షుండను వేరొక పుత్రుండుండె వానికి గలిగిన సంతానము ఐదవ కౌరవ పాండవులుగా పరిణమిల్లినవి. ధర్మరాజ దుర్యోధనాదుల ఐమీడునకు నిరువదవ తరమువారలు. ఇచట ద్రౌపది పాండవులకన్న నాలుగు తరములు పెద్దే కాకుండా ఏకవంశజ మరియు నేక గోత్రజ. అయితే యూమెను నమోనిజయునియు పాండవ జన్మాంతరమే ద్రౌపదీ నందవనియు కాబట్టి వంశ గోత్ర వయస్సులందును దోషము లేదందురేమో?

కాని పైన జూపిన శకుంతలా దుష్యంతులయు తపతీ సంవరణులయును వివాహంబులం గూర్చినా కంత విడదేదు, మాధవికి జరిగినది వివాహమా? నియోగమా? మాధవీ విశ్వామిత్రులయు మాధవీ ఇక్ష్వాకులయు బొందికల గూర్చియు [illegible] వివాహ యోగ్యమా? కాదా? అను నా యీ సంశయ పంచ యుంబులకు సమాధానమొసంగనిందుమూలకముగా బండితులను వేడుకొను చున్నాను

కందూరు జాతర

మిఠాయి సుంకం

మహబూబునగరం తాలూకలో వైగ్రామజాతర మొన్న మొన్ననే జరిగినది ఈగ్రామంలోనుండు రామస్వామి దేవాలయంకలదు దానిపేర ఫాల్గుణశుద్ధ పౌర్ణమిమొదలుకొని అమావాస్యవరకు జాతర సాగును, ఈసంవత్సరముకూడ ప్రతిసంవత్సరము వలె యథాప్రకారం పదిహేను దివసముల జాతరసాగినది. ఈజాతరలో వేయబడిన మిఠాయి దుకాణదారులనుండి జాకీరుదేవ్రాప్తికు వచ్చినబోలీసువారు గ్రామ పాటీసుపటేలు కలిసి శక్కెరకు సుంకములు వసూలుచేయుటకు పైనుండిఆజ్ఞలు వచ్చినవని తమయిష్టానుసారంగ సుంకములు వసూలుచేసిరేగాక మిఠాయిపొట్లములుకట్టించి తీసుకొనిరి మరియుజాతరలో ఆరోగ్యశాఖవారుకూడ తమయిష్టానుసారముగ సుంకములువసూలుచేయుట మరువలేము

మహమ్మద్ ఆజంగారు కొత్తవిద్యామంత్రి

హైదరాబాదు ప్రభుత్వంవారు [illegible] నిజాం ప్రభువుగారి ఫర్మాన్ అనుసారముగా శ్రీ నవాబ్ మహమ్మదు ఆజంగారిని మన విద్యామంత్రిగా నియమించినారు, వీరి ౧ ఖుర్దాదునుండి అనగా మూడు వారమునుంచి కొత్త ఉద్యోగం స్వీకరిస్తారు వీరి స్థానములో పైసభాప్రెసిడెంటుగా నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహద్దరుగారు నియమింపబడిరారు నవాబ్ మెహదీయార్జంగ్ బహద్దరుగారు తమ విద్యామంత్రి పదవిని ౧ ఖుర్దాదునాడు మహమ్మదాజంగారికి అప్పగిస్తున్నారు.

జానంపేటవార్తలు

(సవరణ)

వైగ్రామంవార్తలు తా॥ ౧౦ ౼ ౧౩౫౪ ఫసలి గోలకొండ పత్రికలో ప్రకటించియుండెను అట్టివార్తలో కవీసముపాంమాట్లాల క్రిందట పంచుషు జమైతులు చెల్లించె సర్కారీ చహారమ్ కిస్తు దబ్బు పోగా మిగిలినదబ్బు తెచ్చిపెట్టుకున్నారు అనుదానికి దువ్వం కిస్తు దబ్బుపోగా మిగిలినదబ్బు తెచ్చిపెట్టుకున్నారని భావించేది. (స్వవిలేఖరి)

శ్రీ రామభక్త సమాజమువారు నాంపల్లిలో ౧౫ ఏప్రిల్ నుండి ౨౫ ఏప్రిల్ వరకు సంపూర్ణరామాయణ హరికథలు చెప్పిస్తున్నారు. బాలరామాయణ పోటీ పరీక్షలు అంత్యాక్షరి పోటీపరీక్షలు అందరికి వక్తృత్వ పోటీలు జరుపుదురు. ఉత్తములను వెండి పాత్రలలో బహూకరింతురు పైన టనే పోటీలలో, పాల్గొనువారు పైసమాజమువారికి వినతులంపుకోవలెను.

కీ. శే. దామోదర రెడ్డిగారు

కీర్తిశేషులగు శ్రీ ఆర్. దామోదరరెడ్డి బి ఏ బారిస్టర్ హైకోర్టు సీనియర్ కౌన్సల్ యొక్క అకాల మరణమునుగురించి బంధువులు మిత్రులు ప్రజాసంస్థలవారు హృదయపూర్వకముగ తమసానుభూతిని తెలిపియున్నారు, అట్టిబంధువులు మిత్రులు మొదలైనవారందరికిని సాహృదయపూర్వక కృతజ్ఞతల నర్పించుకొనుచున్నాను. పరమేశ్వరుడు కీర్తిశేషులగు దామోదరరెడ్డి గారి యాత్మకు శాంతిని ప్రసాదించుగాక.

ఆర్. రామకృష్ణారెడ్డి

Khan & Son

To Let

గోలకొండ పత్రిక

Golkonda Patrika

Vol 19 No 28 | Published on every Monday and Thursday, Hyderabad-Dn | 29 - 3 - 45

కమ్యూనిస్టుల దుష్ప్రచారము

ఆంధ్ర పితామహుని జవాబు

ఖమ్మంలో ఆంధ్రమహాసభ మడికొండలో మార్చి ౨౧, ౨౨, ౨౩ తేదీలందు జరుపబడినది. ౨౨ వ తేదీన కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ మందుముల నర్సింగరావుగారిని తమ పార్టీ కరపత్రములు పంచుకొనుటకై అనుజ్ఞ కోరిరి. శ్రీ నరసింగరావుగారి అనుజ్ఞ నొసంగిరి. "పోటి మహాసభను పెట్టుట యే నాగపూర్ వారి ప్రధాన ఆశయం" అనే కరపత్రాలు పంచిపెట్టబడినవి. అందు రెండవ పేజీలో శ్రీ హనుమంతరావు పంతులుగారిపై కూడా అబద్ధ ప్రచారమున్నది. శ్రీ పంతులుగారు మహాసభలో తమపై ఆరోపింపబడిన నిందకు జవాబు చెప్పుచు శ్రీ పులిజాల వెంకటరమణయ్యగారు తన అభిప్రాయముగా "తక్కిన మా సూచనలు బాగున్నవని సెలవిచ్చినారు" అను అబద్ధమును వ్రాయ సాహసించినారనియు, తాను వారితో ఈ మాటలు అనలేదనియు శ్రీ వెంకటరమణయ్యగారికి పంతులుగారికి జరిగిన సంభాషణను సాంతం విశదీకరించిరి.

శ్రీ వెంకటరమణయ్యగారు పంతులుగారిని కూడ తన అబద్ధం ప్రచారముకొరకు వినియోగించుకొనుట చాలా ద్రోహము కనుక యీ ప్రకటనతో పంతులుగారి కమ్యూనిస్టుల సూచనలు బాగున్నవని అభిప్రాయమిచ్చినను పచ్చిఅబద్ధ ప్రచారమని తేటతెల్లమగును. ఈ ప్రకటనకు జవాబునొసంగుచు శ్రీ నరసింగరావుగారు రాజీవిషయములు ఎట్లు భగ్నమైనది వాస్తవమును కమ్యూనిస్టు వారు ఈ ప్రకటన తీయుటలోగల అర్థమును వివరించుచూ సంధిభగ్నమునకు శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారే కారకులనియూ ... తమ కార్యదక్షత్వమును అంగీకరించుచూ పార్టీ వ్యవస్థలతో శ్రీ రెడ్డిగారు ... సూచనల్లా త్రోసిపుచ్చి ... దానిని భగ్నముచేసినారనియూ విశదీకరించిరి.

బట్టల రాదం

హైదరాబాదులో పొట్టల(తిండి)కొరత వచ్చింది. ఇక బట్టల కొరత వస్తుందట కొరత వస్తుంది అనే వరకు లాట్ కొట్టినారా అని వర్తకులు చిటికె లేస్తారు ... కట్టుకొని పొట్టలు పగుల నవ్వుకొంటారు.

జనపదులా నాగరములూ అన్నట్లుగా వెర్రి లోకం చదువురాని మూకయే ప్రధానంగా ఉండే దేశంలో కొత్తకొత్త వదంతులు కొత్తకొత్త శాసనాలు వచ్చేవరకు తలక్రిందై పోతాయి. గింజలరేషన్ అనేవరకు గింజలన్నీ విప్రవినోదుల గారడీవలె ... గంటలలో మాయమౌతవి. బ్రెడ్డురేషన్ అని ౩ నెలలనాడు అన్నారు. మరునాడు పిడుకానికి పోయినవట్టి ... దొరకకపోయెను. కపాసాలరేషన్ అనేవరకు దుకాణాలనిండుగా నిన్న కనబడిన కప్పులు మరునాడు మాయం. బట్టలరేషన్ వస్తుందని అనుకున్నారో అప్పుడే బట్టలు వీధులలోకి ... నిన్న ... ఒక నాయకుని ... దుకాణంలోకి ... కొన్నారు. రాదం వస్తుందనగానే యీ అవస్థ వచ్చింది.

నిన్న ... సరుకులు ఈ ... ఎక్కడికి పోతవి. దుకాణదారుల యిండ్లలోకి వారి బంధువుల యిండ్లలోకి వారు ఆదేశనిగా కిరాయను తీసుకొని పెట్టుకొన్న యిండ్లలోకి పోతుంటవచ్చును ... బ్లాక్ మార్కెట్టు వృద్ధికి సాయపడుచున్నారు?

హైదరాబాదు యుద్ధనిధికి ... చందాలు వసూలైనవి. ఇంతవరకు మొత్తం ... రూపాయలు వసూలైనవి.

× × ×

ఆంధ్ర విశ్వవిద్యాలయముయొక్క వైస్ ఛాన్సలర్ పదవి ఎన్నికలు జరిగెను. సర్. సీ. ఆర్. రెడ్డిగారు ... అభ్యర్థులుగా నిలిచిరి. ఎక్కువ ఓటులు సర్. సీ. ఆర్. రెడ్డిగారికే వచ్చినందుచేత మరల వారే వైస్ ఛాన్సలర్ అయిరి.

× × ×

వరంగల్‌లో బస్సు ప్రమాదం

(వరంగల్)

తేది. 25-3-45 రోజు వర్ధన్నపేట బస్సు ఒక వ్యక్తికి బస్సు ... ప్రాణాపాయకరమైన గాయము లు తగిలినవి డాక్టరు పరీక్షచేసి బ్రతుకుట అనుమానాస్పదమని చెప్పినాడు సరియైన పోలీసు ఏర్పాట్లు లేనందువలన ఇట్టి ప్రమాదము లిచట తరచు జరుగుచున్నవి ప్రభుత్వమువారు వెంటనే తగుచర్య గైకొనవలెను.

భారత ప్రభుత్వానికి మళ్లీ పరాజయం

24 మార్చినాడు ఢిల్లీ శాసనసభలో మళ్లీ ప్రజాప్రతినిధులు భారత దేశానికి వెంటనే స్వరాజ్యమియ్యవలెను అని లేనంతవరకు బజెటు మంజూరియిచ్చేది లేదు అని తీర్మానం తెచ్చిరి. ప్రజా ప్రతినిధులకు ౫౭ ఓటులు ప్రభుత్వానికి ౫౦ ఓటులు వచ్చెను ఇండియా ప్రభుత్వం మరొకమారు ఓడిపోయెను.

బజెటును ఎత్తి పారవేయవలెను మాట్లాడుచూ నవాబ్జాదా లియాకతలీ గారిట్లు మాట్లాడిరి. ప్రభుత్వాన్ని ఓడించుటకు లీగున్నూ కాంగ్రెసు వారున్నూ ఏదో రహస్య సంధి చేసుకొన్నారని డాక్టర్ ఖరేసాహెబ్‌గారు ఒక పిట్టమ్మ కాకమ్మ కథను మనకు వినిపించినారు. ఇది కేవలం అబద్ధపు సృష్టి అని గమనించవలెను. మేము ప్రభుత్వముతో ... కాము.

ఖాంఆరేపా ... అయిందా లేదా? నవాబ్జాదా ... ఇంగ్లీషు నిఘంటువు ను తీసుకొని అబద్ధపు సృష్టి అనే పదం నేను ... ఒక ధ్వని- ఆదే ...]

ఆర్థిక మంత్రిగారు తన శక్తికొలది దేశహితార్థమై కృషి చేస్తినని అన్నాడు మంత్రిగారు ఇతరుల విమర్శలను పక్కన పెట్టవలెను తన ఎదపై చేయివేసికొని అంతఃకరణమా నీవేమంటావు అని ప్రశ్నించుకొంటే అతనికే తెలిసి వస్తుంది.

శ్రీ వర్థన- ఈ నవాబ్ ... హిందూస్థాని ... వర్తించదా?

నవాబ్జాదా- ఇప్పటి హిందూస్థాని మంత్రులు రాజకీయముగా చచ్చిపోతే అప్పుడు నేను వారి తద్దినపు ఉపన్యాసమిస్తాను.

సర్ జ్వాలా- ఆపనికి ఇంకా చాలాకాలం పట్టుతుంది.

... శక్తిత్రయ మహాసభకు ప్రభుత్వం పసందుచేసిన ... వ్యక్తులు పోతున్నారుకదా ఈ మహాశయులు ఏ భారతదేశానికి ప్రతినిధులండీ: అసలు భారతదేశ మచ్చట ప్రాతినిధ్యంవహించుటలేదు ... హిందుస్థానమే అచ్చట ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఈ వ్యక్తులు ఒప్పుకొని వచ్చే షరతులకు హిందుస్థాన ప్రజ ఒప్పుకొనే వరకేమన్నీ విలువలేదని ప్రపంచ మెరుగుగాక.

తర్వాత బాబాభాయి దేశాయిగారిట్లు మాట్లాడిరి గతవారం చర్చిల్ ప్రధానిగారు తమ సైన్యాలను రైన్ దాటండి అర్మనులను ధ్వంసించండి అని ఆదేశిస్తూ ఇట్లన్నారు "మనం యుద్ధం మన రాజు కొరకు మన దేశంకొరకు మన ప్రాణాలకొరకు ప్రపంచ మానవ స్వేచ్ఛకొరకు చేస్తున్నాము" మేము మానవులమేనా? నాజీ ప్రభుత్వ సభ్యులంటారా? మరి చర్చిల్ ఏమానవుల స్వాతంత్ర్యానికి యుద్ధం చేస్తున్నారు చర్చిల్ చెప్పే మాటలు సత్యములని వ్రిభుత్వ మెరుగునా. పోయిన ... యుద్ధంలో ఇట్లాంటి శ్రీరంగ నీతులనే మీరు వినిపించిరి, తర్వాత మొట్టి ప్రసాదం మాకు దొరికిందో మీకు గుర్తున్నదా."

ఏపూరు పో. గుండ్రాంపల్లి. జిల్లా నల్లగొండ ఈ గ్రామము రా॥ భువనగిరిలో చేరినది. ఇక్కడి చుట్టు ప్రక్కల గ్రామాల పశువులు విపరీత రోగముచే రెండుమూడు దినములలోపలనే చనిపోవుచున్నవి. యీ విషయము పశువైద్యాధికారిగారికి రైతులు తెల్పుకొనలేకపోయిరి కాని వారు లేనందువల్ల ఒకటి రెండు దినములు అక్కడనే వేచియుండినను వారు తిరిగిరానందువల్ల నిరాశచెంది రావలసి వచ్చెను.

గ్రామోద్యోగులు పై విషయమును పైఅధికారులకును తెల్పిరి, కాని ప్రయోజనములేకపోయెను. ప్రభుత్వం వారు తగు ఏర్పాట్లు చేసి పశువుల మరణమునుంచి రక్షించవలయునని గ్రామ ప్రజలు వేడుకొనుచున్నారు.

మా॥ రామన్నపేటలో కలరా వ్యాపించి ఒకటి రెండు కేసులు అయినందు వలన ప్రజలుగుడి వెలలోకి వెళ్లినట్లు తెలియుచున్నది.

[signature]

తేది ... గోలకొండ పత్రికలో ... వార్తలు ప్రచురించియుండిరి. ఆట్టి వార్తలో ... దానికి ... వివరణ ... కారణము కలుగుచున్నది. లేనిచో అట్టివార్త అసత్యమునకు తావుండును. కాపున దయయుంచి సవరణ వెంటనే చేయగలరు. చాలా నమ్మినాను.

Printed and Published ... Golkonda Press. Editor, S. Prathapa Reddy, B.A. B.L.